



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 10-2-2026 | పేజీలు : 10




## మున్సిపల్ ఎన్నికల్లో విచ్చలవిడి ఖర్చులు

# అభ్యర్థులూ జాగ్రత్త..!



- మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో వార్డుకు రూ. లక్షల వరకు ఖర్చు?
- ప్రచారానికి రోజుకు లక్షకు పైగా ఖర్చు చేస్తున్న అభ్యర్థులు
- ఓడిపోయాక ఓటర్ల ఇళ్లకు వెళ్లి డబ్బులు అడిగే పరిస్థితి తెచ్చుకోకండి
- ఖర్చు పెట్టేముందుఆలో చించుకోవాలి



ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ,కౌంటింగ్



2లో



## ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### మెదక్ జిల్లా విద్యాధికారి విజయ

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 9 విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మెదక్ జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిలపూర్, కౌడిపల్లి బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మితంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి సలహాలు సూచనలు ఇచ్చి ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని 10 జిపిఏ సాధించాలని సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులు కౌడిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓం ప్రకాష్ సరిత,అనిల్ ప్రసాద్ రెడ్డి, జగదీష్, లక్ష్మి, దీపిక, కృష్ణమూర్తి, పీఈటి కృష్ణగౌడ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి

### -సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి9 ఫిబ్రవరి 12న తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనీ జయప్రదం చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అయక్షురాలు శ్యామల అన్నారు.ఫిబ్రవరి 12 వ తేదీన సమ్మెలో కౌడిపల్లి పి హెచ్ సి లోని ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొంటున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరుకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చిందన్నారు.కార్మికులు తమ హక్కులు సాధించుకోవడానికి ఈ చట్టాలు కనీస వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ, ఇతర హక్కులు సాధించుకొని కార్మికులు తమ హక్కులను పొందుతున్నారని అన్నారు .ఆశా వర్కర్లకు ఇప్పటి వరకు ఫిక్స్డ్ వేతనాన్ని నిర్ణయించి అమలు చేయకుండా పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తుందన్నారు.ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యజమానులకు అనుకూలంగా చట్టాలను రద్దు చేసి వాటి స్థానం లో లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర నష్టం అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ,, 26 వేల రూపాయలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న సమ్మె జరుగుతుందని అన్నారు.మండలం లో ఉన్న కార్మికులు అందరూ తప్పకుండా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ,బాలమని,మంజుల పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ,కౌంటింగ్

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ ఎం .మకరందు ఐపిఎస్

మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 09: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన అనుసరించే మున్సిపల్ పోలింగ్ ,కౌంటింగ్ లను నిర్వహించాలని ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందం అన్నారు.సోమవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను, రిసెప్షన్,కౌంటింగ్ కేంద్రాలతో పాటు తూప్రాన్ పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా తెలంగాణ అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ పోలింగ్, కౌంటింగ్ లతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా జరగాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ ఎలక్షన్ కమిషనర్ మకరందుకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ,అదనపుకలెక్టర్,అదనపు ఎన్నికల అధికారి నగేష్ లు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సరళి పై చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ,డీఎస్పీ, సి ఐ, ఎస్ ఐ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీకే ఓటేద్దాం.. అభివృద్ధి కి బాటలు వేద్దాం

**- అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో అందరి నోటా ఇదే మాట**

**- ఏ నలుగురు ఓచోట గూడినా ఎన్నికల చర్చే**

**- అభివృద్ధికే తమ ఓటు అంటున్న పేట ఓటర్లు**

**- విజ్ఞతతో ఓటేయాలంటూ అభ్యర్థుల వినతులు**



**అందోలు, ఫిబ్రవరి09, (ప్రజాజ్యోతి):** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ ఓటర్లు అధికార పార్టీకి జై కొడుతున్నారు. ఏ నలుగురు ఓచోట గుడినా అధికార పార్టీ నే గెలిపించాలంటూ చర్చలు చేస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అందోల్-జోగిపేట మున్సిపాలిటీ లో అభివృద్ధి సాధ్యపడుతుంది అంటూ ప్రచారం చేస్తున్నారు. ఓ పార్టీ అధికారంలో ఉంటే మరో పార్టీని గెలిపించడం ద్వారా అభివృద్ధి జరగదని అధికార పార్టీ అభ్యర్థులతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని సామాన్య ఓటర్లు సైతం ప్రచారం చేస్తున్నారు. చదువుకున్న యువత మరో అడుగుసి అమ్మమ్మలకు, తాతయ్యలకు నచ్చచెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు.

**మెజారిటీ మహిళలు కాంగ్రెస్ వైపే**

కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కోసం వ్యాపారాలను ప్రోత్సహించడం, వడ్డీ లేని రుణాల ను అందించడం, ఉపాధి కల్పన కోసం కంపెనీల ఏర్పాటుకు జరుగుతున్న కృషి, ఆడబిడ్డలు ఉన్నత చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి ఉన్నత చదువు ఆగిపోవద్దనే ఉద్దేశంతో ఆందోల్-జోగిపేట ప్రాంతంలో నర్సింగ్ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాల, రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటుకు మంత్రి చేసిన కృషి పట్ల మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారు. అందోల్-జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ ఓటు కాంగ్రెస్ పార్టీకే అంటూ కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు భరోసా ఇస్తున్నారు.

**అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో**

**రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు**

అందోల్-జోగిపేట మున్సిపాలిటీ ప్రాంతంలో గడిచిన రెండు సంవత్సరాల కాలంలో మంత్రి దామోదర రాజనర్సింహ కృషితో రూ.250 కోట్ల వ్యయంతో వివిధ పనులు మంజూరై వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కొన్ని పనులు ప్రారంభ దశలో ఉంటే, మరికొన్ని పనులు ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతుండగా.. మరికొన్ని పనులు పూర్తి కావస్తున్నాయి. పరిసర ప్రాంతాల నుండి జోగిపేట ప్రాంతానికి రాకపోకలు పెంచేందుకు నూతన వంతెన నిర్మాణం, రిక్షా కాలనీ అంబేద్కర్ చౌరస్తా, మధ్యరంగం మీదుగా డాకూర్ అండర్‌పాస్ బ్రిడ్జి వరకు రోడ్డు వెడల్పు చేస్తూ రవాణా సౌకర్యం పెంచేందుకు పనులు ప్రారంభించారు. జోగిపేట పట్టణానికి రాకపోకలు పెరగాలనే ఉద్దేశ్యంతో సంగుపేట నుంచి అన్నాసాగర్ వరకు రూ.20 కోట్లతో విశాలమైన రోడ్డు మరియు సెంట్రల్ లైటింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. రూ.2.31 కోట్లతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురి బిల్డింగ్, సీసీ రహదారులు, ఎక్స్టర్నల్ డ్రైనేజి అండ్ టాయిలెట్స్ రిపేర్లు, ప్రహారిగోడ నిర్మాణం, అక్సిజన్ పైప్లైనింగ్ సిస్టమ్, సెప్టిక్ ట్యాంక్ రిపేరింగ్ పనులు కొనసాగతున్నాయి. అందోల్లో ప్రధాన రహదారి పక్కన రూ.60 కోట్లతో ఆసుపత్రి భవనం నిర్మాణం, రూ. 43 కోట్లతో నర్సింగ్ కాలేజి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. రూ.5.39 కోట్లతో నెహ్రూమెమోరియల్ డిగ్రీ కళాశాల, జూనియర్ కాలేజీ, మహిళా పాలిటెక్నిక్ కాలేజీ, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ, కేజీబీవిలో, మహిళా డిగ్రీ కాలేజ్ ప్రహారిగోడల నిర్మాణం, అంతర్గత రహదారులు, టాయిలెట్స్ వంటి పనులు కొనసాగుతున్నాయి. రూ.20 కోట్లతో ఎంఈఓ, ఎంపీడీఓ, ఆర్డబ్లుఎస్, పంచాయతిరాజ్ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ ఆఫీసుల సముదాయానికి నిధులు మంజూరు అయ్యాయి. అభివృద్ధికి తార్కానంగా నిలుస్తున్న ఈ పనులే అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాయని విశ్లేషకులు, సామాన్య ప్రజలు భావిస్తున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఐడి కార్డులు వారంలో ఇస్తామన్న డిఎల్పిఓ

## ఇతర సౌకర్యాలను కల్పిస్తామని హామీ

## డిఎల్పిఓ తో చర్చలు జరిపిన సిఐటియు నాయకులు



జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )డివిజన్లోని గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నుంచి 7 నెలల వేత నాలు పెండింగ్లో ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల పలుమార్లు విన్నవించిన సందర్భంగా సోమవారం డీఎల్పిఓ తో సిఐటియు బృందం చర్చలు జరిపింది. ఈ వారంలో పెండింగ్లో ఉన్న వేతనాలు,గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు స్పష్టమైన హామీ ఇచ్చారు, దీంతో పాటు బెల్లం, సబ్బులు, నూనెలు, గ్లౌజులు, షూస్ వీటన్నింటినీ ఈ నెలలో ఇచ్చి పరిష్కారం చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే ఎలా జీవనం కొనసాగిస్తారని, డిఎల్పిఓ హామీ ప్రకారం వెంటనే వేతనాలు, సౌకర్యాలు ప్రతినెలా వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. తక్కువ జీతాలు ఉండే కార్మికులను ఇబ్బంది పెట్టకుండా అన్ని గ్రామాలలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన వేతనాల్ని కూడా ప్రతి నెల ఇవ్వాలని కోరారు. ప్రతినెలా వేతనం రాకపోవడంతో పెద్ద ఎత్తున కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, అన్ని గ్రామాలలో అందరికీ ఒకే రకంగా వేతనాలు కూడా రాకపోవడం ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సీఐటీయూ ) నాయకులు ఆనంద్ నర్సింలు, జయరాజు, యేసు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 9 : మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యను బోధించి సుపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కలెక్టర్ గా వై.శ్రీకాంత్ డిఈఓ గా అస్మా బేగం ,ఎంఈఓ గా ఎన్ .సిరి ,ప్రధాన ఉపాధ్యాయులుగా యం.వైష్ణవి మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో సుజాత మాట్లాడుతూ ..విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్, లతా,మహమ్మద్ పాషా, దశరథ్ ,నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# దీవించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా.

## 11 వార్డు కారు గుర్తు కౌన్సిలర్ అభ్యర్థి కల్బుర్గే రాజేశ్వరి విజయ్ కుమార్...



సదాశివ పేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 9: అభివృద్ధి టీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కి సాధ్యమని ప్రజలు నన్ను దీవించి గెలిపిస్తే ఎల్లవేళ లా అండగా ఉండి వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని. కారు గుర్తు అభ్యర్థి కల్బుర్గే రాజేశ్వరి విజయ్ కుమార్ ఆదివారం ఇంటింటిప్రచారం ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి అందజేశారు గతం లో కెసిఆర్ ప్రభుత్వం. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన 100% సంక్షేమ పథకాలను అమలు చేశారని ప్రజలు గమనించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ప్రచార కార్యక్రమంలో. ఎన్నికల ఇంచార్జ్ విట్టల్ రెడ్డి పార్టీ నాయకులు వాదోని చంద్రశేఖర్ రాజు. మనోహర్. విశ్వేశ్వర్. నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి



సదాశివపేట ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి: సోమవారం రోజున సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలు కోనాపూర్ మరియు నాగులపల్లి ను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. కోనాపూర్ ప్రాథమిక పాఠశాలలో తరగతి వారిగా గణితం,ఇంగ్లీష్ మరియు తెలుగు విషయాలను పరిశీలించడం జరిగిందని, నాగులపల్లి పాఠశాలలో భోజనం నాణ్యత, మెనూ అమలు, వంటగది పరిశుభ్రత, పాత్రల శుభ్రత, నిల్వల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని, మండలం లోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శ కాలకు అనుగుణంగా ఉండాలని, పోషక విలువలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని,భోజనం తయారీ సమయంలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ఎలాంటి నిర్లక్ష్యం తగదని వంట వండే సిబ్బందికి సూచించారు,కొన్ని పాఠశాలల్లో భోజనం సంతృప్తికరంగా ఉందని అభినందనలు తెలియజేస్తూ, లోపాలు ఉన్న చోట తక్షణమే సరిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎంలు పద్మ, జయకృష్ణ, ఉపాధ్యాయులు, సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం, మధ్యాహ్న భోజనం నిర్వాహకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# పాలన చేతకాకపోతే తప్పుకో సీఎం రేవంత్ రెడ్డి

## సీఎం పై విమర్శల వర్షం కురిపించిన..

## మాజీ ఎంపీ నవనీత్ కౌర్




జహీరాబాద్ ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి న్యూస్) పట్టణంలో ఎన్నికల ప్రచార బాగంగా సోమవారం నాడు హుగ్గేల్లి బసవేశ్వర చౌక్ నుండి బిజెపి నాయకులు కార్యకర్తలతో ర్యాలీతో జాతీయ రహదారి రోడ్డు పై దత్తగిరి కాలనీ బస్టాండ్ భవాని మందిర్ చౌరస్తా బాగా రెడ్డి స్టాచు నుండి శివాజీ చౌక్ వరకు ర్యాలీతో అక్కడికి వచ్చేసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పై సినీ నటి మాజీ ఎంపీ నవనీత్ కౌర్ విమర్శల వర్షం కురిపించారు రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు ఏమైంది నిరుద్యోగ భృతి రైతు భరోసా ఆడ పక్షులకు బంగారం నువ్విచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నా వని వారు విరుచుకపడ్డారు నీ తోటి పాలన శాఖ కాదు తెలంగాణ ప్రజలకు ఇంత మోసం చేస్తున్నావంటే ఒక్కసారి నీ గుండెపై వేసుకొని చెప్పాలని వారి మండిపడ్డారు. జహీరాబాద్ పురపాలిక ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరేయాలని వారన్నారు. బిజెపి కౌన్సిలర్లను గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని వారు సూచించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రపంచ దేశాలు మన ప్రధానిపై పూల వర్షం కురిపిస్తున్నారని వారు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్. జైరాబాద్ ఎన్నికల ఇంచార్జ్ పైడి ఎల్లారెడ్డి. మాజీ ఎంపీ బాగారెడ్డి తనయుడు జైపాల్ రెడ్డి. బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు జహీరాబాద్ తాలూకా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



అల్లాదుర్గం ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. మండల పరిధిలోని ముప్పారం గ్రామంలో ఎమ్మెన్నార్ హాస్పిటల్స్ సౌజన్యంతో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వచ్ఛంద సేవకులు అంబదాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరానికి గ్రామస్తులు భారీగా తరలివచ్చి వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు చేయించుకు న్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎమ్మెన్నార్ హాస్పిటల్ డాక్టర్లు వైద్య శిబిరంలో భాగంగా అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు చికిత్స తో పాటు రోగులకు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత విట్టల్, గ్రామ నాయకులు నాగరాజు, వీరేశం, రోహిత్, యాదయ్య తోపాటు వైద్యులు ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, చెవి, ముక్కు, స్త్రీ వైద్య నిపుణులు పాల్గొన్నారు.



## పోటా పోటీగా ఇంటింటి ప్రచారం ఓటర్లను ఆకట్టుకున్న ర్యాలీ

**ముందుకు దూసుకెళ్తున్న 10వ వార్డు అభ్యర్థి చింతల లక్ష్మి**

మెదక్ టౌన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 9 సోమవారం ప్రచారంలో భాగంగా 10వ వార్డు అభ్యర్థి చింతల లక్ష్మి చివరి రోజు ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని వీధు లన్నీ సందర్శిస్తూ ఓటర్లను కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ప్రచారంలో స్థానిక నాయకులు మహిళలు పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ఎంపీడీవో, సర్పంచ్



అల్లాదుర్గం ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. జాతీయ ఉపాధి హామీ పథకం పనులను సోమవారం ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాండు, వార్డ్ మెంబర్లు బత్తిని రాందాస్, మంగలి పాండు, కార్యదర్శి ప్రభాకర్ తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా అవకాశం ఇవ్వండి నస్రీన్ బేగం

మెదక్ టౌన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి9 గురువారం చివరి రోజు ప్రచారం లో భాగగంగా 10 వ వార్డు అభ్యర్థి గా గెలిపించాలని వార్డు ప్రజలను కోరిన నస్రీన్ బేగం. 10 వ వార్డు ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వండి ప్రజాసేవే నా లక్ష్యం. మీ సమస్యలు నా బాధ్యతగా తీసుకుని పరిష్కారం కోసం ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను. అభివృద్ధి కోసం, మన వార్డు భవిష్యత్తు కోసం నన్ను ఆదరించి అవకాశం ఇవ్వండి.ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# మెదక్ బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### బిఆర్ఎస్ ఖేల్ ఖతం దుకాణం బంద్

### పదేళ్లు పీకలేనోళ్లు ఇప్పుడు ఏమి చేస్తరు

### మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు ఘాటు వ్యాఖ్యలు



మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 09: మెదక్ మున్సిపాలిటీ మీద కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రం రాందాస్ చౌరస్తావద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉంది మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని పిలుపు నిచ్చారు.పదేళ్ల బిఆర్ఎస్ లంగలు ఏమి చేయలేదని ఘాటైనా వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలోనే అభివృద్ధి సాధ్యం కనుక మన అభ్యర్థులు గెలిస్తేనే మెదక్ లొ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మనను మోసం చేయడానికి మళ్ళీ వస్తున్నారు.బిఆర్ఎస్ నేతలు బట్టలు ఉడ దిస్తున్నారు.స్వంత కూతురే చెబుతుంది కెసిఆర్ అవినీతి చేశారని అయన గుర్తు చేశారు.మన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నాము. రైతులకు రుణమాఫీ చేశాము.ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తున్న ఘనత మన ప్రభుత్వానిదే అన్నారు. చేయి గుర్తుపై ఓటేయాలి బిఆర్ఎస్ నేతలు మాయ మాటలు చెప్పారు. బిఆర్ఎస్ నేతలు పైసలు పంచుతరు తీసుకోవాలి.మీ బిడ్డ మొఖం చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. బిఆర్ఎస్ నేతలు సొంత విమానాలు, సొంత ఇళ్ళు ఫాం హౌజ్ లు కట్టుకు న్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ నేతలు ఏమి చేయాలె అధికారం లేనప్పుడు ఎవ్వరికి భయపడలేదు.కులం మతం ప్రాంతం లేదు నేను మీ బిడ్డను ఏ సర్వే రిపోర్ట్ చూసినా 29 సీట్లు మెదక్లో గెలుస్తుంది. అధికార పార్టీ గెలుస్తేనే అభివృద్ధి సాధ్యం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఎంటో చూపిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## గెలిపించండి ఐదేళ్లు సేవ చేస్తా

**11 వ వార్డు అభ్యర్థి కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్**



మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 09: ఒకసారి అవకాశం కల్పించి కారు గుర్తుపై ఓటేసి గెలిపిస్తే ఐదేళ్లపాటు మీ సేవ చేస్తానని 11 వ వార్డు అభ్యర్థి కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ ఓటర్లను కోరారు. సోమవారం నాడు పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన అనంతరం భారీ ర్యాలీతో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద జరిగిన మాజీ మంత్రి హరీష్ రావు కార్నర్ మీటింగ్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అభ్యర్థి సావిత్రి కూడా మాట్లాడుతూ గతంలో చేసిన అనుభవంతో వాటితో పాటు మెదక్ పట్టణాన్ని సుందర నందనంగా తీర్చిదిద్దుకుందామని కోరారు. ప్రచారంలో ఏడుపాయల మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజల తీర్పు స్పష్టం, కోహీర్ మునిసిపాలిటీ కైవసమే లక్ష్యం

### మునిసిపల్ ఎన్నికల ప్రచార భారీ ర్యాలీలో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నా మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్



జహీరాబాద్, ఫిబ్రవరి09(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కోహీర్ పట్టణంలోని మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం భారీ బైక్ ర్యాలీతో ప్రారంభమై 16 వార్డుల అభ్యర్థులకు మద్దతుగా బీదర్ బేస్ వద్ద నిర్వహించిన రోడ్ షోలో పాల్గొనడం జరిగింది. ఈ ప్రచారంలో మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో కోహీర్ పట్టణం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ఎ బస్తీకి కి వెళ్లినా ఆ ప్రాంత ప్రజల బాధలు వర్ణనాతీతం, ఒక్కరు కూడా వారి పాలనలో వారిని పట్టించుకున్నా పాపాన పోలేదు. అందుకని మీకు మాట ఇస్తున్నాం మన పార్టీ ప్రకటించిన 16 వార్డు సభ్యులను మీరు ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధిని మీ ముందుకు తీసుకువచ్చి గెలిచిన సభ్యుల తో పని చెప్పించే బాధ్యత నాది. అందుకని రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమా పథకాలు అమలు అవుతున్నాయి. ఈ అభివృద్ధి పరంపర ఇలాగే కొనసాగాలంటే అధికార పార్టీకి ఓటు వేసి కోహీర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఓటర్లను కోరడం జరిగింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శంషీర్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి , హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియొద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్,16 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోహీర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్లాదుర్గం ఎస్బిఐ బ్యాంకు లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

అల్లాదుర్గం ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. అల్లాదుర్గం ఎస్బిఐ బ్రాంచ్ లో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో ఖాతాదారులకు కేవైసీ, రీ కేవైసీ, ఈ కేవైసీ, సీకేవైసీ ఉద్గం పోర్టల్, సైబర్ నేరాలు తదితర అంశాలపై బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకులో అందుబాటులో ఉన్న సెక్యూరిటీస్ స్కీమ్స్, ఇన్సూరెన్స్ పథకాలు, ఇతర అన్ని రకాల సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, సి ఎస్ పి ,ప్రవీణ్, ఆర్బిఐ సెల్ కౌన్సిలర్ అజయ్ కుమార్, మహేశ్వర్ గౌడ్ తో పాటు ఖాతాదారులు పాల్గొన్నారు.

# మట్టిలో పుట్టిన ఆణిముత్యాలు మార్థి పాఠశాల కు చెందిన. సమీరా. అరుణ.మౌనిక..

## వాలీబాల్ కబడ్డీ ఆటలలో ప్రతిభ



కల్హే ర్.. 9.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా నుండి మండల కేంద్రమైన కల్హేర్ మార్థి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మారుమూల గ్రామమైన మాటికి వేమ ఉపాధ్యాయుడు లేని కొరత ఉన్న తమ పట్టుదల కృషి శ్రమ మన మండలానికి మన పాఠశాలకి మన రాష్ట్రానికి పేరు తేవాలి కృషితో మెరిసిన ముత్యాలు సమీరా అరుణ మౌనిక మంచి ప్రోత్సకం అందించి రాష్ట్రానికి దేశానికి మంచి ఆటలు అందించడానికి వీటికి సహకరించాలని స్థానిక యువ ఆర్యవైశ్య సంఘం సభ్యుడు హనుమాన్లు మరియు ఇతర యువకులు ఉన్నత అధికారులు సాహసహకారులు అందించాలని ఇలాంటి వారికి పూర్తిగా ముత్యాలు ఆటలు ఆరోగ్యాన్ని ఇస్తాయి, మానసిక ఉల్లాసానిస్తాయి, గ్రామానికి పేరుని తెస్తాయి అందులో బాలికలు మెరికల్లాంటి అమ్మాయిలు వాలీబాల్ లో ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎదగడం గర్వించదగ్గ విషయం వ్యాయామ ఉపాధ్యాయుడు పి. ఈ టీ. ఉపాధ్యాయుడు లేని మార్థి పాఠశాలలో కు చెందిన. సమీరా, మౌనిక, అరుణ జిల్లా స్థాయిలో ఆడడం అందులో మౌనిక జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడం విశేషం బాలురు బాలికలు వాలీబాల్ కబడ్డీ ఆటను చక్కగా ప్రదర్శిస్తున్నారు అందుకు ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు

# పథకాలు మాయి ప్రచారం కాంగ్రెస్ ది

**రెండేళ్లలో ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు,,,,**

**రామాయంపేటకు డివిజన్ డిగ్రీ కాలేజీ సిద్దిపేట్ రోడ్డు మేమే ఇచ్చాము,,,,**

**కెసిఆర్ ఉద్యమంతోనే తెలంగాణ వచ్చింది,,,,**

**పేట నియోజకవర్గం పోయింది మా హాయంలో కాదు,,**

**, మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,,,,,**



ప్రజా జ్యోతి రామయంపేట్ ఫిబ్రవరి 9,,,, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా చిల్లిగవ్వ కూడా తమ సొంతంగా తెచ్చి ఖర్చు చేసింది ఏమీ లేదని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆయన రామాయంపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అబద్ధాల కోరన్నారు మెదక్ చర్చి ఏసుప్రభు మీద ఏడుపాయల దుర్గమ్మ మీద అప్పటి ఎన్నికల సభలో ఓట్లు తిని ఇప్పటివరకు కూడా పథకాలను కొనసాగించలేని రేవంత్ రెడ్డిని రామాయంపేట మున్సిపల్ లో టీఆర్ఎస్ ను గెలిపించి హైదరాబాదులో గువ్వ పలగొట్టాలని ఆయన అన్నారు మెదక్ రామయంపేట నర్సాపూర్ మున్సిపల్లలో ఓడిపోతామని భయంతోనే ముఖ్యమంత్రి భయపడి మెదక్ ప్రచారం రాలేదని ఆయన అన్నారు. రామాయంపేట పట్టణానికి బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశామని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారు తెలంగాణ పోరాటం చేసి తెలంగాణ తెచ్చిన తర్వాత ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు మాట ఇచ్చిన తప్పకుండా నెలలోనే 2000 రూపాయల పెన్షన్ పథకం ఉచిత రైతు బీమా కేసీఆర్ కిట్టు ఉచిత బియ్యం పథకం కరోనాకాలంలో ప్రతి ఇంటికి 1500 రూపాయలు బియ్యము సరఫరా చేసిన ఘనత అతనిది అన్నారు కాంగ్రెస్ రామయంపేట పట్టణంలో ఎటువంటి నిధులు లేకుండా గతంలో 30 కోట్ల రూపాయలు మిగులు నిధులు టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి వచ్చిన పైసల్ని ఖర్చు పెడుతున్నారన్నారు నిధులు మావి పథకాలు మావి కాంగ్రెస్ తన పేరు చెప్పుకొని శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అన్నారు రామాయంపేట మున్సిపాలిటీ లో 12 స్థానాల్లో బిఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్కు గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ మాజీ ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి టిఆర్ఎస్ 12 వార్డుల అభ్యర్థులు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా పి ఆర్ టి యు 55వ ఆవిర్భావ దినోత్సవం

మునిపల్లి పిబ్రవరి 9 ప్రజాజ్యోతి: పి.ఆర్.టి.యు మునిపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల వనరుల కేంద్రం మునిపల్లి వద్ద పీఆర్ టీయూ సంఘ 55వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీఆర్ టీయూ సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు శ్రీ సామల యాదగిరి గారి చిత్రపటానికి పూలమాల వేసి మండల నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం మునిపల్లి మండల అధ్యక్షులు చంద్రమౌళి పీఆర్టీయూ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రయ్య, సంగమేశ్వర్, అలాగే ఈ సంవత్సరం పదవీ విరమణ పొందుతున్న మునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశోక్ కుమార్, ఖమ్మంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, బోడపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం లను సన్మానించారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి భీమ్ సింగ్, మునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి లను పీఆర్ టీయూ మండలశాఖ పక్షాన ఘనంగా సత్కరించారు. పతాకావిష్కరణ అనంతరం మునిపల్లి ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పీఆర్టీయూ సంఘం తరపున పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఈ రోజు ప్రభుత్వ ఉపాధ్యాయులతో





సమానంగా జీతభత్యాలు, సౌకర్యాలు పొందుతున్నారంటే అది పి ఆర్ టి యు 55 సంవత్సరాల నిరంతర పోరాట ఫలితమేనని అన్నారు. 1971లో సామల యాదగిరి గారు పి ఆర్ టి యు ను స్థాపించకముందు పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు తీవ్ర వివక్షకు గురయ్యేవారని, జీతాలు, పెన్షన్, లీవులు, మెడికల్, మెటర్నిటీ లీవ్ తదితర అంశాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులతో పెద్ద వ్యత్యాసం ఉండేదని గుర్తు చేశారు.పి ఆర్ టి యు పోరాటాల ఫలితంగా మహిళా ఉపాధ్యాయినులకు 5 అదనపు సీఎల్‌లు, 180 రోజుల మెటర్నిటీ లీవ్, చైల్డ్ కేర్ లీవ్, 010 ద్వారా ప్రతి నెల 1వ తేదీన జీతాలు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయ హోదా, ఇంక్రిమెంట్లు, ఫిట్మెంట్లు, లోన్లు వంటి అనేక సౌకర్యాలు సాధ్యమయ్యాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 76 వేలకుపైగా సభ్యత్వాలతో పి ఆర్ టి యు అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా కొనసాగుతోందని, జూా రద్దు, పెండింగ్ డీఏలు, మెరుగైన పీఆర్సీ సాధన కోసం ప్రభుత్వం పై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.అనంతరం మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ, తాను పంచాయతీరాజ్ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరినప్పటికీ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారి హోదా కి అర్హత పొందడంలో పీఆర్ టీయూ కీలక పాత్ర పోషించిందని అన్నారు. ప్రస్తుతం అపరిష్కృతంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సంఘాలన్నీ గతంలో వాలే కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి సురేందర్,మండలబె విద్యాధికారి,భీమ్ సింగ్,మునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉమేష్, జిల్లా నాయకులు రమణ, వీరయ్య, వెంకటేశం, రాములు, సోమలింగం, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, సిద్దేశ్వర్, కిష్టయ్య, చంద్రశేఖర్, సూర్యనారాయణ, అశోక్ కుమార్, రాజు గోపాల్, మనోహర్ రెడ్డి, అజారుద్దీన్, నజీర్ అలీ, మహిళా నాయకులు సంతోషి కుమారి, కల్పన, మధురిమ, అరుణ కుమారి తదితరులు మరియు పెద్ద సంఖ్యలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## లక్ష్యాన్ని ఎంచుకుని.. కలలను సాకారం చేసుకోవాలి

నర్సాపూర్ ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి) విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ మార్గదర్శకత్వంలో, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు 'ఉద్యోగ, ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కార్యక్రమం' నిర్వహించి మాట్లాడారు.. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత వివిధ విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉన్న కోర్సులు, వాటికి నిర్వహించే ప్రవేశ పరీక్షల గురించి వివరించారు. పీజీ, బీఈడీ వంటి కోర్సుల ప్రాధాన్యతను తెలిపారు. డిగ్రీ స్థాయి నుంచే ప్రిపరేషన్ మొదలుపెడితే సులువుగా ఉద్యోగాలను సాధించవచ్చని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాల మేరకు ప్రతి విద్యార్థి సమయాన్ని వృథా చేయకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రమేష్, శ్రీనివాస్, హేమంత్, రాజు, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రణాళికాబద్ధంగా చదవడం, పోటీ పరీక్షలకు సిద్ధం కావడంపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా సర్పంచులు పనిచేయాలి: ఎంపీడీవో. హరి నందన్ రావు.

కల్హే ర్. 9 ఫిబ్రవరి.. టప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత కార్యం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో. నూతనంగా ఎన్నికైన సర్పంచులు అభివృద్ధి పనులతో ప్రజల మన్ననలు పొందాలని ఎంపీడీవో హరినందన్ రావ్ సూచించారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో జరిగిన సర్పంచులు, ఉప సర్పంచుల సమావేశంలో ఎంపీడీవో హరి నందన్ రావు మాట్లాడుతూ . 15 వ ఆర్థిక సంఘం ద్వారా త్వరలోనే పంచాయతీలకు నిధులు విడుదలవుతాయని ఎంపీడీవో తెలిపారు. కల్హే ర్ మండలానికి చెందిన. కృష్ణపూర్ శశికళ తుకారాం. మార్డి ఎన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి. మీర్ఖంపేట్. ఈశ్వరమ్మ . రాపర్తి జైపాల్. ఇందిరానగర్. సంఘన్న. మండల కేంద్రమైన కల్హే ర్ సర్పంచ్ కోడి గంగారాం ఉప సర్పంచ్ పెరుమళ్ళ మహేష్. తదితర గ్రామాలకు చెందిన ఉపసర్పంచ్. పుష్పగుచ్ఛమిచ్చే శాలువాతో సన్మానించడం జరిగింది. సర్పంచ్ ఉప సర్పంచ్ లతో సంభాషిస్తూ ఎంపీడీవో హరి నందన్ రావు ప్రజాసేవ ప్రజల కొరకు ప్రజల మన్నల కొరకు చేయాలని భిన్నత్వంలో ఏకత్వం అన్నట్టు ప్రతి ఒక్కరి సమస్యలపై దూర దృష్టి పెట్టి వాటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని వారితో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈవో కృష్ణకుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ సంరక్షణే లక్ష్యం

### బాల్యవివాహాలను అరిక డదాం
### గ్రామంలో మద్యం విక్రయం బంద్
### కోతుల బెడద నివారణకు చర్యలు.
### సర్పంచ్, నాయిని వెంకట్ గౌడ్( గజిని).

కొల్చారం (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 9: గ్రామంలో కోతుల బెడద నివారణకు తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్( గజిని) స్పష్టం చేశారు. సోమవారం నాడు మండల పరిధిలోని అప్పజిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గంతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరి అభిప్రాయం మేరకు గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ గ్రామసభ లో కొన్ని అంశాలు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఆయన వెల్లడించారు.

**1. బాల్య వివాహాల నిరోధం** గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని నిర్ణయించడమైనది. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని గ్రామ స్తులకు అవగాహన కల్పించడం జరిగింది. వివాహం చేసేవారు మరియు దానికి సహకరించే వారు (పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, క్యాటరింగ్ వారు) శిక్షార్హులని నోటీసులు జారీ చేయాలి.

**2. కోతుల బెడద నివారణ** గ్రామంలో కోతుల వల్ల పంటలు మరియు ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి తక్షణ చర్యలు చేపట్టాలి. అటవీ శాఖ అధికారుల అనుమతితో కోతులను పట్టుకుని దూరంగా ఉన్న అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించడమైనది.

**3. మద్యపాన నిషేధం/నిరోధం** గ్రామ పొలిమేరల్లో బెల్ట్ షాపులను మరియు అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించాలని సభ నిర్ణయించింది. మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.



**4. మహిళా భవన నిర్మాణం** మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) సమావేశాల కోసం, శిక్షణ తరగతుల కోసం గ్రామంలో ఒక శాశ్వత మహిళా భవనం నిర్మించాలని తీర్మానించడమైనది. దీని కోసం తగిన స్థలాన్ని కేటాయించి, పంచాయతీ నిధులు లేదా ప్రభుత్వ గ్రాంటుల ద్వారా నిధులు సమీకరించాలని నిర్ణయించారు.

**5. మా ఊరు - నా వారసత్వం** కేంద్ర ప్రభుత్వ "మేరా గావ్ మేరీ ధరోహర్" పథకం కింద మన గ్రామ చరిత్ర, సంప్రదాయాలు, కట్టడాలు మరియు కళలను డిజిటల్ రూపంలో భద్రపరచాలని నిర్ణయించడమైనది. గ్రామంలోని పురాతన ఆలయాలు, చారిత్రక ప్రాధాన్యత ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయాలని తీర్మానించారు

**6. సెగ్రిగేషన్ షెడ్ మార్పు** – మైనింగ్ ప్రభావం వల్ల ప్రస్తుతం ఉన్న చెత్త శుద్ధి కేంద్రం సమీపంలో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతుండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున, పాత సెగ్రిగేషన్ షెడ్‌ను అక్కడి నుండి తొలగించాలని నిర్ణయించడమైనది. మైనింగ్ ప్రభావిత ప్రాంతానికి దూరంగా, గ్రామానికి అనువైన వేరొక చోట కొత్త షెడ్ నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. ఈ గ్రామ సభ లో గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్( గజిని) ఉప సర్పంచ్ చలం నర్సింలు , వార్డు మెంబర్లు సదల నర్సింలు, కన్నె బోయిన శేఖరయ్య, రామాంజశీ, మానేపల్లి సావిత్రి, కాదురి సుశీల , పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సత్య నారాయణ , ఎన్ జీవో నవనీత , వీ ఓ అశోక్ గ్రామ మహిళ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ గడ్డమీద హస్తం జెండా ఎగరేస్తాం సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం





నారాయణఖేడ్ ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లాఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్ లోపాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,ఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గజ్జలకాంతం, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నగేష్ కుమార్ శేట్కర్, ముందుగా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం మంగళ్ పేట్ దుర్గ భవాని అమ్మవారి ఆలయం నుండి బైపాస్ లో గల శివాజీ చౌక్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి రాజీవ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్లో పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ..... ఖేడ్ గడ్డమీద హస్తం జెండా ఎగరేస్తాం అని, సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దు తాం అన్నారు. ఓటర్ అన్న మీ ఓటు మాకేవెయ్యాలన్నరు. రోడ్ షోలో మంత్రి హాజరుద్దీన్ ఎంపీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాల్సిందేనని ఆ దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని స్పష్టమైన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల కాలం నుండి నారాయణఖేడ్ పట్టణాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం చిన్నచిన్న పనులను కూడా చేయలేక ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేయడం జరిగిందని అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో రింగ్ రోడ్డు, అర్బన్ పార్క్, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీటి సమస్య, విద్యుత్ సమస్య లేకుండా ప్రతి ఒక్క కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టామని సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ప్రతి గల్లీలో వేయడం జరిగిందనితెలిపారు ఈ కార్యక్రమంలో 15 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పట్లోళ్ల రేఖా ప్రవీణ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి

## 10వ వార్డులో మంత్రి దామోదర ప్రచారం

అందోలు, ఫిబ్రవరి09, (ప్రజాజ్యోతి): 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన పట్లోళ్ల రేఖా ప్రవీణ్ ను వార్డు ఓటర్లు భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి దామోదర రాజనర్సింహ వార్డు ఓటర్లను కోరారు. అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో వార్డులో జరిగిన కార్నర్ మీటింగ్ కు హాజరైన మంత్రి మహిళలతో, వార్డు సభ్యులతో మాట్లాడుతూ.. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారానే మన ప్రాంతం పట్టణం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే గుణం ఉన్న పట్లోళ్ల రేఖా ప్రవీణ్ కు వార్డు ఓటర్లు తమ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, పడగె సత్యం, తుపాకుల సునీల్, గుర్రపు కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్, చిట్యాల మధు, కుమ్మరి భాస్కర్, పట్లోళ్ల శీను, రాజు, లక్ష్మణ్, మహేష్ సుధాకర్, జగదీష్ పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మున్సిపల్ ప్రచార సభలో పాల్గొన్న యువజన నాయకుడు శెట్టి మహేందర్

కల్హే ర్. 9.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార సందర్భంగా స్థానిక నవ యువకుడు శెట్టి మహేంద్ర మరియు తన బృందంతో కాంగ్రెస్ సహచర కార్యకర్తలు కలిసి కాంగ్రెస్ పార్టీని బలంగా ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట గత 60 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఏ పార్టీ చేసింది ఏమీ లేదని కాను ప్రతి ఒక్కరు మాటలకు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ గుర్తు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించగలరని మనవి చేయుచున్నారు.



# అబద్ధాల హరీష్‌రావు ఉన్నత అధికారులను అవమానించాడు

**మెదక్ జిల్లాను నియోజకవర్గాన్ని దోచుకపోయాడు,,,,,, మూడు లక్షల కోట్ల రూపాయలు సిద్దిపేటలో అభివృద్ధి చేసుకున్నాడు,,,,, పదేళ్లలో ఏమి చేయలేదు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదు,,**

**,,, డివిజన్ ఇవ్వలేదు పోరాటానికి విలువ ఇవ్వలేదు ప్రజా పోరాటంలో దిగివచ్చారు ,, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం నాటక మాడారు,,,,,, పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ ను దోచి హరీష్ రావుకి అప్పగించింది,,,,,, అభివృద్ధికి రథసారధి రేవంత్ రెడ్డి,,,,,**

**మెదక్ లోని నాలుగు మున్సిపల్ లలో కాంగ్రెస్ జెండా,,,,, కాంగ్రెస్ గెలవకుంటే అభివృద్ధి లేదు నిధులు రావు,,,,, గెలిపించుకుంటే అన్నిసౌకర్యాలు వస్తాయి,,, బాధ్యత మీదే మీ చేతుల్లోనే అభివృద్ధి,,, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,,,,,**



రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 9,,, పచ్చి అబద్దాల హరీష్ రావు మంత్రి పదవి నిర్వహించి ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని అబద్ధాలు అని చెప్పడం అతని అవివేకమని మాజీ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు అతని కుమారుడు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రాములు రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ఎన్నికల రోడ్ షోలలో మాట్లాడుతూ అన్నారు ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిని అబద్ధాలని హీనంగా మాట్లాడిన హరీష్ రావు ఎక్కడ న్యాయంగా ఉన్నాడని ప్రశ్నించారు తన్నిన ఘనత హరీష్ రావు అన్నాడు ఒక ఐపీఎస్ ఆఫీసర్ ఘోర పదంతో తిట్టిన హరీష్ రావు నేడు నేడు ప్రచార సభల్లో నీతులు చెప్తున్నాడు .అన్నారు పదేళ్లలో ఏం చేశారు రామాయంపేట పట్టణాన్ని దత్తత తీసుకొని ఏమి ఉద్దరించారని అడిగాడు. సిద్దిపేటలో కోమటి చెరువును అభివృద్ధి చేసిన ఒక్క పర్సెంట్ డబ్బులు ఇస్తే రామాయంపేట మల్లెచెరువు సుందర నందనవనంగా మారింది అన్నారు మినీ ట్యాంక్బండ్ చేస్తానని పేటను దత్తత తీసుకున్నానని ప్రగల్బాల్ పలికిన హరీష్ రావు మల్లెచెరువులో మురికినీలు ఇంకా పెరిగింది అన్నారు కట్టపై కంకర పోసి రైతులకు ఇబ్బందులు పెడుతున్న వాటిని పట్టించుకోని పద్మ దేవేందర్ రెడ్డి హరీష్ రావులు ఇంకా ఏమీ అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు పట్టణం మధ్యలో రోడ్లన్నీ గుంటలతో విడిచిపెట్టి పోయారన్నారు కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే 12 వార్డుల్లో సీసీ రోడ్లు నిర్మించామని ఆయన తెలిపారు 30 కోట్ల రూపాయల నిధులు అని చెప్పిన వారికి రెండు వేల కోట్లతో అభివృద్ధి మెదక్ నియోజకవర్గం చేశామని ఆయన అన్నారు ఎవరు అబద్ధాలు చెప్పారు దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పిన వారు వీరు కాదు అని ప్రశ్నించారు దళితులకు మూడేకాల భూమి ఇస్తాం అన్న ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు ప్రతి పౌరునికి ఇల్లు ఇస్తామని ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు పదేళ్లలో ఎప్పుడు కూడా ఇవ్వలేదన్నారు .కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే కొత్త రేషన్ కార్డులను కుటుంబాలను గుర్తించి ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారులందరికీ కూడా సన్న బియ్యం ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి సహకారంతోనే రామాయంపేటకు లైట్లు రోడ్లు ఎక్కడలేని విధంగా 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల వేల మంది విద్యార్థులకు ఉచిత విద్య కార్పొరేట్ స్థాయిలో లభిస్తుందన్నారు .ఎమ్మెల్యే రోహిత్ లో మాట్లాడుతూ ఏ ప్రభుత్వానికైనా స్థానిక సంస్థలు సహకారం చేస్తేనే గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు మన అభివృద్ధికి మార్గమన్నారు మనం మనకు ఓటు వేసుకొని గెలుచుకోలేకపోతే అభివృద్ధి రావడం శూన్యం అన్నారు గెలిపించుకుంటేనే అన్ని సౌకర్యాలు అభివృద్ధి జరుగుతుంది అది మీ చేతుల్లోనే ఉందని చేతు గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారం ఉన్నప్పుడే 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ఏం అభివృద్ధి చేయకుండా ప్రజల ధనాన్ని దోచుకున్నారన్నారు .తెలంగాణలో అన్ని నియోజకవర్గాలు వెనుకబడిపోతే ఉన్న డబ్బు అంతా కూడా తమ మూడు నియోజకవర్గాల్లో మామ అల్లుడు కొడుకు అభివృద్ధి చేసుకున్నారన్నారు హరీష్ రావు మెదక్ రామయంపేటకు ఉన్న అన్ని రకాల నిధులను సిద్దిపేటలో తీసుకువెళ్లి అక్కడ అభివృద్ధి చేసుకొని మళ్లీ ఇక్కడ మళ్లీ నాకు మాకు ఓటేస్తే అభివృద్ధి చేస్తాం అనడం బూటకమని ఆయన అన్నారు మీ అభివృద్ధిని మీరు చేసుకోమని ఆయన కోరారు

# మన వార్డు మనం అభివృద్ధి చేసుకుందాం

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య



జహీరాబాద్, ఫిబ్రవరి 09( ప్రజా జ్యోతి న్యూస్ )పట్టణ పురపాలక ఎన్నికల భాగంగా రాంనగర్ 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య కడప కడపకు ప్రచారంలో సోమవారం నాడు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తమ ఓటు హస్తం గుర్తుకు వేయాలని అన్నారు. 8వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని బలపరచాలని కాంగ్రెస్ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్యను ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో 8వ వార్డు కమల్ దుర్గమ్మ విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసు కుంటూ, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వ హించారు. ఈ సభ్యునిర్భంగా దుర్గమ్మ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ముఖ్యంగా 8వ వార్డు సమస్యల పట్ల గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మండి పడ్డారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని సృష్టిం చేశారు.వార్డు ప్రజలు ఆశీర్వాదంతో గెలిపిస్తే 8వ వార్డు ఒక మోడల్ గా తీర్చు దిద్దుతానని అన్నారు. ప్రజలకి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేయాలని వీధి వీధికి మారు మోగించారు.